జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

మంగళవారం | 8-4-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 304 పేజీలు: 4 వెల : రూ.7

# మద్యం తాగి వాహనాలు నడిపితే..
# లైసెన్సులు రద్దు



* ఇప్పటికే 70 మంది వాహనదారుల లైసెన్స్ రద్దు
* మరో 60 మంది వాహనదారులు లైసెన్స్ రద్దుకు ప్రతిపాదనలు
* మైనర్లు, త్రిబుల్ డ్రైవింగ్‌తో పట్టుబడితే అపరాధ రుసుం, కేసులు
* జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి

**శ్రీకాకుళం, ఏప్రిల్ 7(వార్త):** మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడిన వాహన చోదకుల లైసెన్స్‌లను చట్ట ప్రకారం రద్దు చేస్తామని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి అన్నారు. ఇప్పటికే 70 మంది వాహన చోదకులు లైసెన్సులు రద్దు చేశామని, మరో 60 మంది వాహన చోదకుల లైసెన్స్‌లను రద్దుకు జిల్లా రవాణా కమిషనర్ వారికి ప్రతిపాదనలు పంపించామన్నారు. సోమవారం ఒక ప్రకటనను విడుదల చేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ట్రాఫిక్ రూల్స్, రహదారి భద్రత నియమాలు తూచా తప్పకుండా పాటించాలన్నారు. శ్రీకాకుళం పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలో భాగంగా ద్విచక్ర వాహన దారులు, ఆటోలు పార్కింగ్ నకు కేటాయించిన నిర్దేశించిన ప్రదేశాల్లో వాహనాలు పార్కింగ్ చేయాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించిన వాహనాలను సీజ్ చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సదరు వాహనాలను చట్ట ప్రకారమే రిలీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆర్టీసీ కాంప్లెక్స్, రైతు బజార్, ఏడు రోడ్లు కూడలి వద్ద ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా ఆటోలు అధిక సంఖ్యలో రహదారి మార్గంలో నిలపరాదని, సమయానికి మించి వాహనాలు నిలిపినట్లైతే ట్రాఫిక్ త్రోయింగ్ వాహనంతో ఆటోలను సంబంధిత పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరుగుతుందన్నారు. మైనర్లు డ్రైవింగ్ నకు పాల్పడితే అందుకు బాధ్యులుగా వారి తల్లిదండ్రులు లేదా సంబంధిత వాహన యజమానులపై కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రతీ వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, హెల్మెట్ ధరించాలని, వాహనాలను డ్రైవ్ చేసేందుకు తప్పనిసరిగా డ్రైవింగు లైసెన్సు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దన్నారు. మైనర్లు, త్రిబుల్ డ్రైవింగ్ చేసి పట్టుబడితే జరిమానాలతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అస్తవ్యస్తంగా నంబరు వాహనాల ప్లేట్లను అమర్చవద్దని, వాహనాల్లో సైలెన్సర్లు మార్పులు చేపట్టి సౌండు పొల్యూషన్ చేయవద్దని, ఆటో డ్రైవర్లు వాహన రికార్డులు సక్రమంగా కలిగి ఉండాలని, పరిమితికి మించి ప్రయాణికులను అనుమతించవద్దని వాహనదారులను, ఆటో డ్రైవర్లను జిల్లా ఎస్పీ కోరారు. వాహనదారులు, ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ట్రాఫిక్ నియంత్రణకు ట్రాఫిక్ పోలీసులు తీసుకున్న చర్యలకు ప్రజలు ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని కోరారు. లైసెన్స్ లేని, మైనర్లైన మీ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని, రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన పెంచాలని, ఎల్లప్పుడూ అన్ని ఆధారాలతో, రక్షణతో, డ్రైవింగ్ చేసేలా పిల్లలకు తెలియజేయాలని తల్లిదండ్రులకు జిల్లా ఎస్పీ సూచించారు.



## ఆటో బోల్తా

* ఏడుగురు విద్యార్థులకు గాయాలు * ఆసుపత్రిలో చికిత్స * డ్రైవర్ నిర్లక్ష్యమే కారణం * ఆటోల్లో కిక్కిరిసి తరలిస్తున్న డ్రైవర్లు
* నిబంధనలు పాటించని ఆటో డ్రైవర్లు



**ఇచ్చాపురం, ఏప్రిల్ 7 (వార్త):** పలువురు డ్రైవర్ల నిర్లక్ష్యం కారణంగా నిత్యం రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇచ్చాపురం మండలంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటో బోల్తా పడింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న విద్యార్థులకు గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే.. ఇచ్చాపురం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రైవేట్ స్కూల్ విద్యార్థులు తరలిస్తున్న ఆటో బోల్తా పడింది. పురుషోత్తం, ఏఎస్‌పేట నుండి హెబ్రోన్ మిషనరీ ప్రైవేట్ స్కూలుకు సుమారు 15 మంది విద్యార్థులతో ఆటోలో తరలిస్తున్నారు. ఓవర్ టేక్ చేయాలని లారీ కంటే ముందుగా వెళ్లేందుకు ప్రయత్నం చేయగా ఒక్కసారిగా అదుపుతప్పి ఆటో బోల్తా పడింది. ప్రమాదంలో ఏడుగురు విద్యార్థులకు గాయాలయ్యాయి. ఏఎస్‌పేటకి చెందిన విద్యార్థి బొండాడ యతిన్‌కి తీవ్ర గాయాలయ్యాయి. మిగిలిన విద్యార్థులకు ప్రవేట్ ఆసుపత్రులకు తరలించారు. సీఐ చిన్నం నాయుడు, టౌన్ ఎస్ఐ ముకుందరావు, ఏఎస్ఐ గోపాలకృష్ణ తదితరులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్ సుగ్గు డిల్లేశ్వరరావుపై కేసు నమోదు చేశారు. సోమవారం ఒంటిపూట బడి కావడం, పరీక్ష ఉండడంతో వేగంగా ఆటో నడిపే క్రమంలో ప్రమాదానికి కారణమయ్యారు. ప్రైవేట్ స్కూల్ విద్యార్థులను తరలించే ఆటోలు, స్కూల్ బస్సులు నిబంధన పాటించడం లేదు, ఆటోకు మూడు వైపులా గ్రిల్స్ ఏర్పాటు చేయాలి, ఆరుగురుకి మించి విద్యార్థులను తరలించకూడదు. బ్యాగులను ఉంచేందుకు లగేజ్ ఏర్పాటు చేయాలి. కానీ అటువంటి నిబంధనలేవి పాటించడం లేదు. ఎక్కడైనా ప్రైవేట్ స్కూలు బస్సుకో ఆటోకో ప్రమాదం జరిగిన వెంటనే విద్యాశాఖ అధికారులు, పోలీసులు, రవాణా శాఖా అధికారులు అప్రమత్తమై వారం రోజులు పాటు కౌన్సెలింగ్ పేరుతో హడావిడి చేస్తారు. ఆ తర్వాత అంతా మామూలే. ఇటీవల ఇటువంటి ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి. అయినప్పటికీ ఆటోల డ్రైవర్లు కొందరు పట్టించుకోవడం లేదు. పోలీసులు, రవాణా శాఖ అధికారులు కొరడా విధిలిస్తే తప్ప ప్రమాదాలు నియంత్రించలేమని పలువురు అభిప్రాయ పడుతున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తక్కువ డబ్బులకు తీసుకువెళ్లాలని ఆరుగురు వెళ్లే ఆటోలో 20 మందిని 30 మందిని కిక్కిరిసి తరలిస్తే ఆటో చార్జీలు కలిసి వస్తాయని అటువంటి ఆటోలో ఎంచుకుంటున్నారు. ఆటో డ్రైవర్లు కూడా విద్యార్థులు దింపిన వెంటనే ఆటో స్టాండ్ లో సీరియల్ లో పెట్టవచ్చని వేగంగా నడిపి ప్రమాదాలకు కారణమవుతున్నారు.

## పశు బీమా.. పరిహారం.. పరిహాసం

* ఆవు మరణించి నాలుగేళ్లయినా అందని సాయం * బాధితురాలి నిస్సహాయత * అధికారుల తీవ్ర బాధ్యతారాహిత్యం * పశుసంవర్ధక శాఖ మంత్రి ఇలాకాలో ఒక సూర్య కుమారి కథ



**శ్రీకాకుళం/ బూర్జ, ఏప్రిల్ 7 (వార్త):** బూర్జ మండలం నీలంపేట గ్రామానికి చెందిన జొన్నలగడ్డ సూర్య కుమారి గత నాలుగేళ్లుగా ఒక చిన్న ఆశతో, ప్రభుత్వ పశు నష్ట పరిహార పథకం ఎప్పుడు వస్తుందా అని ఆశగా ఎదురుచూస్తున్నారు. ఆమె ఇంటి పాడి ఆవు 2020 డిసెంబరు 15న మరణించింది. అదే ఆవు, ఆమె అత్త కనకదుర్గమ్మ ఆరోగ్యం కోసం కొన్నది. 97 ఏళ్ల వయస్సులో పక్షవాతం వచ్చిన అత్తకు అదే ఆవుపాలు ప్రధాన ఆధారం. ఆమె రెండు సంవత్సరాలపాటు ఆ పాలమీదే జీవించారు. మరణించాక మూడు నెలలకే ఆ ఆవు చనిపోవడం, సూర్య కుమారిని మానసికంగా కుదిపేసింది. ఆవు మరణించిన వెంటనే, అధికారులంతా వచ్చారు. స్థానిక వెటర్నరీ డాక్టర్, గోపాలమిత్ర సిబ్బంది సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఫోటోలు తీశారు. చెవిపోగు (ఎయిర్ ట్యాగ్) నంబర్ నమోదు చేశారు. మరణం రోజునే రిజిస్టర్‌లో వివరాలు రాశారు. చివరిలో "క్లెయిమ్ ఇవ్వాలి" అని కూడా రాసారు. కేర్ టేకర్ కన్నం నాయుడు, వెటర్నరీ అసిస్టెంట్ టి. వెంకటరమణ, అప్పటి వాలంటీర్ ఆంజనేయులు, గ్రామ పోస్టుమాన్ ఎస్.పి. రాజు, ఇంకా గ్రామంలోని పలువురు పెద్దలు కూడా పోస్టుమార్టం నిర్వహించినప్పుడు ఉన్నారు. వెటర్నరీ అధికారి మరణించిన ఆవు ఫోటోలను కూడా తీసుకున్నారు. అప్పుడు ఆమెకు కలిగిన నమ్మకం ఇప్పుడు లేదు.ఇది నష్టం అయినా ప్రభుత్వం అండగా నిలుస్తుందనే భావన. కానీ కాలం గడిచినా, ఆ నమ్మకానికి న్యాయం జరగలేదు. కలెక్టరేట్‌కు వెళ్లిన ప్రతిసారి ఒకటే సమాధానం "మీ విషయం పరిశీలిస్తాం." ఏదో ఒకటి అనవచ్చనుకున్నారు. చివరికి నాలుగేళ్లు గడిచిన తర్వాత అందిన అధికారిక సమాధానం ఆమె ఆశల్ని చిదిమేసింది. "ఇది దూడ కావచ్చు... అందుకే బీమా వర్తించదు" అని ఒక వెటర్నరీ అధికారి మాటల్లో కొంత నిర్లక్ష్యం, కొంత అసహాయం పలికాయి. రెండు సార్లు దూడలకు జన్మనిచ్చిన ఆవును 'దూడ'గా ఎలా పరిగణించారన్న ప్రశ్నకు సమాధానం మాత్రం ఏ అధికారి వద్దనూ దొరకలేదు. అంతేగాక, రిజిస్టర్‌లో "క్లెయిమ్ ఇవ్వాలి" అని రాసిన అధికారులే ఇప్పుడు అదే క్లెయిమ్‌ను తిరస్కరించడం సూర్య కుమారికి తీవ్ర అసంతృప్తిని కలిగించింది. వాస్తవానికి, ఆమె పేరు, ట్యాగ్ నంబర్, మరణ తేది, జాతి వివరాలతో కూడిన పూర్తి నమోదు, అధికారుల సంతకాలతో ఉన్నదే. అయినా, నాలుగేళ్ల తరువాత ఇది అర్హత లేని క్లెయిమ్‌గా ప్రకటించబడడం చాలా మందిని ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఆమె అడుగుతున్న ప్రశ్నలు సూటిగా ఉన్నాయి – "ఇది బీమాకు అర్హం కాదు అయితే, అప్పట్లో ఎందుకు బీమా చేశారు? చెవిపోగు ఎందుకు పెట్టారు? క్లెయిమ్ ఎందుకు రిజిస్టర్‌లో రాశారు?" ఈ ప్రశ్నలకు సమాధానాలు చెప్పే వారు కనిపించడం లేదు. ఇంతలో ప్రభుత్వం మారింది. 2024 ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం పశు నష్ట పరిహార పథకాన్ని పునరుద్ధరించింది. మార్గదర్శకాలు కాస్త స్పష్టమయ్యాయి. కానీ పాత కేసుల విషయమై మాత్రం ఎలాంటి ప్రకటనలూ లేవు. కొత్త పథకానికి కొత్త నిబంధనలు అనేది వాస్తవమే కానీ, గతంలో జరిగిన అన్యాయానికి పరిహారం లేకపోవడమే ఇక్కడి అసలు సమస్య. పాత బాధితులకు న్యాయం జరిగే అవకాశం ఇప్పటికీ కనిపించడం లేదు. సూర్య కుమారి మాత్రమే కాదు. రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటివే ఎన్నో కథలున్నాయి. ఈ ఒక్క ఉదంతం పశు బీమా పథకం

... మిగతా 2లో

## కిశోర వికాసంపై అవగాహన

**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 7(వార్త):** ఇచ్ఛాపురం మున్సిపాలిటీ పరిధిలో గల 23 వ వార్డు బెల్లు పడా కాలనీ స్కూల్లో అంగన్వాడి కేంద్రంల లో కిషోరి వికాసం సభలు ఏర్పాటు చేశారు. ఈ మీటింగ్ లో ముఖ్యంగా బాల్య వివాహ నిరోధక కమిటీ మరియు బాలల సంరక్షణ కమిటీలు ఏర్పాటు చేసి నెలలో 3 మీటింగు లు ఏర్పాటు చేసి గ్రామాల లో,పంచాయితీ లలో, వార్డ్ స్థాయి లో కమిటీ లు చేసి బాల్య వివాహాలు, చైల్డ్ రైట్స్, హెల్ప్ లైన్ ఆవశ్యకత, స్కూల్ ల లో కంప్లైంట్ బాక్స్ గూర్చి, వ్యక్తిగత పరిశుభ్రత, పొక్సో చట్టం గూర్చి వివరించారు.ఈ మీటింగ్ ల లో ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం ప్రతినిధి శాసన శేఖర్, కౌన్సిలర్లు గువ్వడా ప్రదీప్ , గేదల శేఖర్ ప్రధానోపాధ్యాయులు, సచివాలయం సిబ్బంది,సూపర్వైసోర్, అంగన్వాడీ టీచర్స్, కిశోరి బాలికలు పాల్గొన్నారు.



# గ్రీవెన్స్‌లో 190 ఫిర్యాదుల నమోదు

**శ్రీకాకుళం, ఏప్రిల్ 7(వార్త):** శ్రీకాకుళం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మార్గదర్శనంలో "మీ కోసం" కార్యక్రమం జరిగింది. వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను అధికారులు స్వీకరించారు. కలెక్టర్ స్వయంగా ప్రజల ఫిర్యాదులను ఆలకించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ముఖ్యంగా హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసుల విషయంలో సంబంధిత శాఖల అధికారులు బాధ్యతగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) ద్వారా స్వీకరించిన అర్జీలను ఒకేసారి సమర్థవంతంగా పరిష్కరిస్తే, అదే ఫిర్యాదు మళ్లీ వచ్చే అవకాశం ఉండదని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. పెండింగ్ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. ప్రజల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించకుండా, వాటిని సత్వరం పరిష్కరించేందుకు కృషి చేయాలని కలెక్టర్ అధికారులకు పిలుపునిచ్చారు. కాగా, ఈరోజు



వివిధ విభాగాల నుండి మొత్తం 190 ఫిర్యాదులు నమోదయ్యాయి. వీటిలో అత్యధికంగా రెవెన్యూ శాఖకు సంబంధించి 79 ఫిర్యాదులు రాగా, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థకు సంబంధించి 40 ఫిర్యాదులు, పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించి 19 ఫిర్యాదులు వచ్చాయి. ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ లిమిటెడ్‌కు సంబంధించి 10 ఫిర్యాదులు, పురపాలక పరిపాలన మరియు సర్వే సెటిల్మెంట్స్, భూ రికార్డులు, గ్రామీణాభివృద్ధి శాఖల నుండి చెరో 5 ఫిర్యాదులు నమోదయ్యాయి. ఇతర శాఖల నుండి కూడా ఫిర్యాదులు అందాయి. స్వీకరించిన ఈ ఫిర్యాదులను సంబంధిత అధికారులు పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.



## సీతారామ పట్టాభిషేకంలో బీజేపీ నేతలు

**పలాస, ఏప్రిల్ 7(వార్త):** శ్రీ సీతారామ కళ్యాణ మండపంలో పలాసలో నిర్వహించిన పట్టాభిషేకం మహోత్సవ కార్యక్రమానికి పలాస నియోజకవర్గం బిజెపి నాయకులైన కన్వీనర్ శ్రీ రామనంద స్వామి ఆధ్వర్యంలో ఆదివారం సోమవారం నాడు పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించారు. సోమవారం కార్యక్రమానికి పట్టాభిషేకం ఉద్దేశంతో కళ్యాణ మహోత్సవం నర్తు రామారావు పుణ్యవతి దంపతులిచే పట్టాభిషేకం నిర్వహించారు. స్థానిక బంకేశ్వరీ అయ్యప్ప స్వామి ఆలయం ప్రాంగణంలో ప్రసాద్ అన్న ప్రసాదం వితరణ కోసం ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు సిరిపురం తేజస్ రావు, పూడి తిరుపతి రావు, అట్టాడ రవి బాబ్జి ముఖ్య అతిథులుగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తేజస్ రావు మాట్లాడుతూ బిజెపి పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త నడుం బిగించి ముందుకు నడిపితే రానున్న కాలంలో బిజెపి పార్టీ కార్యకర్తలకు ఏనాడు మర్చిపోమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మందస బిజెపి పార్టీ నాయకుడు దృష్టి పాత్ర, జిల్లా మైనార్టీ అధ్యక్షుడైన ఎండి ఫయాజ్ అహ్మద్, పలాస పట్టణ బిజెపి నాయకులు వైశ్యరాజు, జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి పాలవలస వైకుంఠరావు, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బాలకృష్ణ, బిజెపి నాయకులైన గిరి మహందాత , కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరిస్తాం



**పలాస, ఏప్రిల్ 7(వార్త):** సమస్యలు పరిష్కరించిందికే ప్రజా సమస్యల పరిష్కార వేదికని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేనా రామారావు అన్నారు. పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ ఎస్ )కార్యక్రమం లో ఆస్థి పన్ను పేరు మార్పు, డెత్ సర్టిఫికెట్లు, వితంతు పెన్షన్లు వంటి పలు సమస్యలపై సోమవారం మొత్తం 13 దరఖాస్తులు వచ్చేయిని వెల్లడించారు. పరిష్కారం కోసం అందులో డెత్ సర్టిఫికెట్లు కొరకు-07, పెన్షన్ లు కొరకు-3, ఆస్థి పన్ను పేరు మార్పు కొరకు-3 దరఖాస్తులు అందాయని చెప్పారు. ముఖ్యంగా టిడ్కో ఇండ్ల కొరకు ఉన్న సమస్యలు పై ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందని, ప్రభుత్వం నుండి తగిన మార్గ దర్శకాలు వచ్చిన వెంటనే టిడ్కో ఇండ్ల దరఖాస్తులు పరిష్క రించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ తెలియజేసారు.

# మాజీ ఎమ్మెల్యే కృష్ణమూర్తి సతీమణి మృతి

**-తీవ్ర విషాదంలో కింజరాపు కుటుంబం**

**- సంతాపం తెలిపిన మంత్రి అచ్చెన్నాయుడు**

**కోటబొమ్మాళి, ఏప్రిల్ 7(వార్త):** హరిశ్చంద్రపురం మాజీ శాసన సభ్యులు, మంత్రి అచ్చెన్నాయుడు పెద్దనాన్న కింజరాపు కృష్ణమూర్తి నాయుడు జీవన సహచరి శర్వాణి (85) వృద్ధాప్య కారణాల రీత్యా ఇవాళ కన్నుమూశారు. ఆమె మృతికి వ్యవసాయ శాఖామాత్యులు అచ్చెన్నాయుడు నివాళులు అర్పించారు. ప్రస్తుతం వీరు తమ కుమారుడు రీజనల్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ - ఎలక్ట్రికల్ (ట్రాన్స్ కో - ఉత్తరాంధ్ర పరిధి) కింజరాపు రామకృష్ణ ప్రసాద్ వద్ద విశాఖ కేంద్రంగా ఉంటున్నారు. నిమ్మాడ (స్వగ్రామం) లో ఈ రోజు సాయంత్రం అంత్య క్రియలు జరగను న్నాయి. ఆమె మృతి వార్త వినగానే మంత్రి తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. పార్థివ దేహానికి అంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నానని ఓ ప్రకటనలో తెలిపారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. కాగా కేంద్ర పౌర విమానయాన శాఖామాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు కుటుంబ సభ్యులు ఆమె మృతికి సంతాపం వ్యక్తం చేశారు. కాగా.. 1967లో స్వతంత్ర పార్టీ తరఫున హరిశ్చంద్రపురం నియోజకవర్గ ఎమ్మెల్యే గా కింజరాపు కృష్ణమూర్తి నాయుడు పనిచేశారు. కృష్ణమూర్తి నాయుడు, వెంకట్రాములు, దాలినాయుడు, విశ్వనాథం. నలుగురు అన్నదమ్ములు. వీరిలో దాలినాయుడు మంత్రి అచ్చెన్నాయుడు గారు తండ్రి. కాగా శర్వాణి మరణ వార్తతో కింజరాపు కుటుంబంలో ఇవాళ విషాద ఛాయలు నిండి ఉన్నాయి.



## గిరిజన భూములకు రక్షణ కల్పించండి

**కొత్తూరు, ఏప్రిల్ 7(వార్త):** పాతపట్నం నియోజకవర్గంలోని కొత్తూరు మండల కేంద్రంలో గిరిజన సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ సోమవారం నాడు కొత్తూరు మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆదివాసీ గిరిజన సంఘం ఆద్వర్యంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల.ప్రసాద్ గిరిజన సంఘం నాయకులుతో కలిసి ధర్నా చేశారు.ఈ సందర్భంగా సిపియం నాయకుడు సిర్ల ప్రసాద్, గిరిజన నాయకులు మాట్లాడుతూ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఇటీవల జరిపిన సమగ్ర సర్వేలో గిరిజన గ్రామాల్లో అనేక సమస్యలు వెలుగు చూశాయని . అనేక గిరిజన గ్రామాల్లో కనిస మౌలిక సౌకర్యాలు లేవని . గిరిజనుల భూములకు రక్షణ కరువైంది. అనేక గ్రామాలలో సామాజిక భవనాలు గాని, అంగన్వాడీ కేంద్రాలు గాని లేవు. సాగునీరు, త్రాగునీరు లేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. భూ ఆక్రమణలు అధికంగా ఉన్నాయి. గిరిజనుల భూములు గిరిజనేతరులు ఆక్రమిస్తూ, అడ్డుకున్న గిరిజనులపై దాడి చేస్తున్నారు. పోలీసులు కూడా తిరిగి గిరిజనుల పైనే కేసులు పెడుతున్నారు.జిల్లాలు వేరుకావడంతో ఐటీడీఏ లేక గిరిజన గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం గిరిజన గ్రామాలను అభివృద్ధి చేసేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని లేకుంటే గిరిజనులు అందరూ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.అలాగే గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కొత్తూరు మండల తహసీల్దార్ రవిచంద్రకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మొఖలింగం, జయరాజు, ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు సవర దర్మారావు, శివ, దుర్గా రావు, రామారావు సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

# జాబ్‌మేళా పోస్టర్ విడుదల



**శ్రీకాకుళం, ఏప్రిల్ 7(వార్త):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ మేళా పై రూపొందించిన పోస్టర్ ను శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఐఏఎస్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తో కలిసి సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ జాబ్ మేళాకి SSC ,Intermediate, ITI , డిప్లొమా, Degree , బి.ఫార్మసీ చదువుకొని వయస్సు 18 నిండి 30 స%శీ%వత్సరములు మధ్య ఉన్నటువంటి నిరుద్యోగ యువతీ మరియు యువకులకు అర్హులు అని తెలిపారు. తేదీ: 10-04-2025 వ తేదీన అనగా గురువారం ఉదయం 9 గంటల నుండి " ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాతపట్నం " నందు మెగా జాబ్ మేళ నిర్వహించడం జరుగుతుందని ఈ యొక్క మెగా జాబ్ మేళకు సుమారు 15 కంపెనీ ప్రతినిధులు హాజరయ్యి 400 పోస్టులు కి గాను అర్హత కలిగిన అభ్యర్థులను వారి కంపెనీలో ఎంపిక చేసుకోవడం జరుగుతుంది అని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గారు తెలియజేయడం జరిగింది. కావున ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ మరియు యువకులకు తమ వివరములను skilluniverse.apssdc.in వెబ్ సైట్ నందు తప్పనిసరిగా నమోదు చేసుకొని, రిఫరెన్స్ నెంబర్ తో పాటుగా రెస్యూమే, ఆదార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు ఒరిజినల్ మరియు జెరాక్స్,1 పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో ఉదయం 9 గంటలకు జాబ్ మేళా జరుగు ప్రదేశంలో హాజరు కావలసినదిగా ఏ.పి.ఎస్.ఎస్.డి.సి జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ఉరిటి సాయికుమార్ గారు కోరడమైనది. మరిన్ని వివరములకు 91 6301 045 132, 91 97049 60160, 8317652552 నందు సంప్రదించ వచ్చున్నారు. కార్యక్రమంలో జెడ్.పి సీఈవో శ్రీధర్ గారు, పిడి డీఆర్డీఏ కిరణ్ గారు పాల్గొన్నారు.



## పశుబీమా పరిహారం.. పరిహాసం

(మొదటిపేజి తరువాయి)

అమలులో ఉన్న లోపాలను, అధికారుల నిర్లక్ష్యాన్ని నిరూపించడానికి సరిపోతుంది. పథకాలుంటే సరిపోదు %-% వాటి అమలులో నిబద్ధత ఉండాలి. ఒక పేద రైతు కుటుంబానికి ఇది కేవలం 30 వేల రూపాయల విషయమే కాదు - ఇది ప్రభుత్వ వ్యవస్థ మీద వారి నమ్మకం, గౌరవం, ఆశల విషయమై కూడిన ప్రశ్న. ఆవు చనిపోయి నాలుగేళ్లైంది. కానీ న్యాయానికి బాట ఇంకా ముగియలేదు. పశు సంవర్ధక శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చొరవ తీసుకొని సమస్యను పరిష్కరిస్తారేమోనని ఆమె ఆశగా ఎదురుచూస్తున్నారు.

### అది దూడ కాబట్టి ఇవ్వలేదు

ఇదే అంశమై డాక్టర్ జోత్స్నా నాలుగేళ్ల తర్వాత అది దూడ అందుకే పశు బీమా వర్తించడం లేదని చెప్పారు. రెండు దూడలకు జన్మనిచ్చిన దాన్ని దూడ అని ఎందుకు అంటున్నారు అని అడిగే ప్రశ్నకు ఆమె సూటిగా సమాధానం చెప్పలేకపోయారు. రిజిస్టర్లో క్లైమ్ ఇవ్వాలని నమోదు చేసినప్పుడు నాలుగేళ్ల తర్వాత క్లైమ్ను తిరస్కరించడంలో అర్థం లేదనే ప్రశ్నకు ఆమె సమాధానం చెప్పలేకపోయారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## సహజ ప్రసవాలను ప్రోత్సహించండి



**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 7(వార్త):** ఇచ్ఛాపురం మండలంలో స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ దేవేందర్ రెడ్డి సూచనలు మేరకు సిబ్బంది మరియు గర్భిణీలకు సహజ ప్రసవం పై పౌష్టికాహారం పై గైనకాలజిస్ట్ డాక్టర్ సనపల అనూష అవగాహన కల్పించారు.అదేవిధంగా సహజ ప్రసవంపై వచ్చే ఫలితాలు గురించి అవగాహన జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న వారు హెడ్ నర్సు భవాని, ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## వైసీపీ బలోపేతానికి కృషి చేయాలి

**పలాస, ఏప్రిల్ 7(వార్త):** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా కృషి చేయాలని మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. పలాస నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్స్ విభాగం అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన కంచరాన చిన్నబాబు సోమవారం మర్యాదపూర్వకంగా మాజీ మంత్రి డాక్టర్ సీదిరిని స్వగృహంలో కలిశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు చిన్న బాబుని అభినందించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పూర్తిస్థాయిలో కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సిస్టు గోపి, మాజీ పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ సనపల సింహాచలం, కౌన్సిలర్ ప్రతినిధి అంబటి ఆనంద్, కోఆప్షన్ సభ్యులు బమ్మిడి సంతోష్ వైసిపి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆరోగ్య నియమాలు పాటించాలి




**శ్రీకాకుళం, ఏప్రిల్ 7(వార్త):** ప్రతి ఒక్కరు ఆరోగ్య నియమాలు పాటించాలని సీనియర్ మెడికల్ అధికారి వెంకటలక్ష్మి పిలుపునిచ్చారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆరోగ్యం మనిషికి గొప్ప వరంనీ అనారోగ్యంతో బాధపడుతున్న వారికి దాని విలువ తెలుస్తుంది అన్నారు. సరైన వయసులో వివాహం సంతోషానికి నిలయమన్నారు. ఆసుపత్రి ప్రసవాలు తల్లి బిడ్డలకు ఆనందమన్నారు. ఆడబిడ్డకు 21, మగ బిడ్డకు 25 సంవత్సరాలు వివాహ వైస్ అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మాత్రమే గర్భిణీ తనిఖీలు చేయించాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు డాక్టర్ పువ్వల సుజాత, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, హెల్త్ ఎడ్యుకేటర్ విజయలక్ష్మి, ఆశాలు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో హెవీ వెహికల్ డ్రైవింగ్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**శ్రీకాకుళం, ఏప్రిల్ 7(వార్త):** ఆర్టీసీ ఆధ్వర్యంలో నడపబడుతున్న హెవీ వెహికల్ డ్రైవింగ్ శిక్షణకు సంబంధించిన 20 వ బ్యాచ్ ను జిల్లా ప్రజా రవాణా అధికారి శ్రీ ఆకాశపు విజయకుమార్ గారు, ఈ దినం ప్రారంభించినారు. తదుపరి 21 వ బ్యాచ్ నందు చేరుటకు ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడమైనదిగా, జిల్లా ప్రజా రవాణా అధికారి శ్రీ ఏ. విజయకుమార్ గారు నేడు ఒక ప్రకటన లో తెలిపారు. లైట్ వెహికల్ లైసెన్స్ ఒక సంవత్సరం అనుభవం కలిగి 21 సం నిండిన వారు ఈ హెవీ వెహికల్ డ్రైవింగ్ ట్రైనింగ్ కు అర్హులు. మొత్తము శిక్షణ 40 రోజుల పాటు వుంటుంది. కావున ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఉపాధి అవకాశాలు మెరుగుపరచు కావాలని మనవి.ఈ కార్యక్రమం లో శ్రీకాకుళం 1.2, వ డిపో మేనేజర్లు శ్రీ అమరసింహుడు, శర్మ, పర్సనల్ ఆఫీసర్ శ్రీమతి కృష్ణవేణి, అసిస్టెంట్ మేనేజర్ రమేష్, శిక్షకుడు జి.న్. రావు, సుమన్ పాల్గొన్నారు.ఫీజు మరియు ఇతర వివరములకు 7382923293, 7095040608 ఫోన్ నంబర్స్ ను సంప్రదించగలరు.




# ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం వద్దు

**చట్ట ప్రకారం సత్వరమే పరిష్కరించి బాధితులకు న్యాయం అందించాలి.**

**-ప్రజా సమస్యల స్వీకరణ ,పరిష్కార వేదిక కార్యక్రమంలో 81 అర్జీలు స్వీకరణ.**

**-ఎస్పీ మహేశ్వర రెడ్డి**



**శ్రీకాకుళం, ఏప్రిల్ 7(వార్త):** ప్రజా పిర్యాదు నమోదు మరియు పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు వినతలు ద్వారా తెలిపే ప్రజా సమస్యలను పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ చట్ట పరిధిలో పూర్తి స్థాయిలో పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి పోలీసు అధికారులను ఆదేశాలు జారీ చేశారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా ఎస్పీ మహేశ్వర రెడ్డి 81 పిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిర్యాదు దారులు సమస్యలను ఎస్పీ ముందు బాధితలు విన్నవించుకోగా, ఎస్పీ సానుకూలంగా స్పందించి, సంబంధిత పోలీసు అధికారులతో జూమ్ ఫోన్ కాల్ ద్వారా మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేసారు. ఫిర్యాదులపై తీసుకున్న చర్యలపై నిర్ణీత సమయంలో నివేదికను అందించాలని అధికారులకు సూచించారు. ఇందులో భాగంగా నడవలేని వృద్ధులు, వికలాంగులు వద్దకు జిల్లా ఎస్పీ స్వయంగా వెళ్ళి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కార దిశగా చర్యలు చేపట్టారు. ఆస్తి, కుటుంబ, చీటింగ్ ఇతరత్రా అంశాలపై 81 ఫిర్యాదులు స్వీకరించడం జరిగింది.

# మందసలో ఐటీడీఏ ఏర్పాటు చేయాలి




**మందస, ఏప్రిల్ 7(వార్త):** మందస తహసీల్దార్ కార్యాలయం ఎదుట గిరిజనులు సోమవారం ధర్నా నిర్వహించారు. మందసలో ఐటీడీఏ ఏర్పాటు చేయాలని, గిరిజన గ్రామాలను షెడ్యూల్ జాబితాలో చేర్చాలని, మౌలిక సౌకర్యాలు కల్పించాలని నినాదాలు చేశారు.

ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సవర గురునాద్, జిల్లా కమిటీ సభ్యులు సవర పాల్గుణరావు లు మాట్లాడుతూ జిల్లాలో ఐ.టి.డి.ఎ లేక గిరిజనుల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని, ఐటీడీఏ ఏర్పాటు చేసి గిరిజన ప్రజల హక్కులు రక్షించాలన్నారు. గిరిజన భూములు ఆక్రమణలు ఆపాలన్నారు. గిరిజన సమస్యలు పరిష్కరించడంలో చొరవ చూపడం లేదని అన్నారు ప్రభుత్వం ఇప్పటికైనా గిరిజన సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.

జిల్లాలో ఐటీడీఏ ఏర్పాటు చేయాలని, గిరిజన గ్రామాలను షెడ్యూలు జాబితాలో చేర్చాలని, 50 శాతం పైగా గిరిజనులు ఉన్న పంచాయతీలను విడదీసి గిరిజన పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని, మాణిక్యపట్నం లో మంచి నీటి సమస్య పరిష్కారం చేయాలని, కొండలోగాం పంచాయతీలో భూ ఆక్రమణలు నివారించాలని, గిరిజనులు సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వాలని, బుడంబొలో స్మశానం సమస్య పరిష్కారం చేయాలని, ఒడిశా సరిహద్దు గ్రామాలలో సరిహద్దు సమస్యలు పరిష్కరించాలని తదితర డిమాండ్ లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యుటీ తహసీల్దార్ కె.రామకృష్ణకు అందజేశారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.మోహనరావు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సవర లఖ్య, త్రినాధ్, జగ్గారావు, పరుశురాం, కోటేష్, సంజయ్, పున్నలమ్మ, దశమి, రూపావతి, సుకుమారి, చింతామణి, కాంతమ్మ, నాగేశ్వరావు, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# బాలకృష్ణను పరామర్శించిన మాజీ మంత్రి సీదిరి

**పలాస, ఏప్రిల్ 7(వార్త):** ప్రముఖ వైద్యులు డాక్టర్ బాలకృష్ణ తండ్రి మల్లేశ్వరరావు మృతికి చింతిస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు. సోమవారం లోని చిన్నబాడంలో ఉన్న బాలకృష్ణ స్వగృహమునకు వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. ప్రముఖ వైద్యులుగా ఉన్న మల్లేశ్వరరావు మృతి తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వైసిపి పట్టణ అధ్యక్షులు షిష్టు గోపి, పలాస మున్సిపల్ వైస్ చైర్మన్ బోర కృష్ణారావు, కౌన్సిలర్లు దుర్గా శంకర్ పండా,సోమేశ్వరరావు, పోతనపల్లి హరి, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు. వజ్రపుకొత్తూరు మండలం మంచినీల్లపేట గ్రామంలో ఇటీవల జరిగిన విషాద ఘటన వేటకు వెళ్లి గల్లంతై మృతి చెందిన ఇద్దరు యువకుల కుటుంబ సభ్యులను కలిసి వారికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి మృతులకు నివాళులు అర్పించిన మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు,వైసిపి నాయకులు, కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ వంక రాజు, మండల వైసిపి అధ్యక్షులు తిర్రి రాజారావు, మత్స్యకార నాయకులు అంబటి ఆనంద్, పలాస పట్టణ అధ్యక్షులు శిష్ట్ గోపి, సెంబురావు, వీరాస్వామి, తులసీరావు, మోహనరావు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



# ప్రభుత్వ సహాయ న్యాయవాదిగా బొత్స సుదర్శన రావు

**శ్రీకాకుళం, ఏప్రిల్ 7(వార్త):** శ్రీకాకుళం జిల్లాలోని ప్రధాన సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టుకు సహాయ ప్రభుత్వ న్యాయవాదిగా న్యాయవాది బొత్స సుదర్శన రావును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జీవో 123 జారీ చేసింది. ఈ మేరకు లా (జి) శాఖ ముఖ్య కార్యదర్శి గొట్టపు ప్రతిభ దేవి ఉత్తర్వులు విడుదల చేశారు. బొత్స సుదర్శన రావు ప్రభుత్వ తరపున సివిల్ కేసులను పర్యవేక్షిస్తారు. ఈ నియామకం ఆయన పదవి చేపట్టిన తేదీ నుంచి మూడేళ్ల పాటు లేదా అంతకు ముందే ఆయన సేవలు ముగిస్తే అప్పటి వరకు అమల్లో ఉంటుంది. ఆయన సేవలకు సంబంధించిన నిబంధనలు గతంలో జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఉంటాయి. ఈ నియామకానికి సంబంధించి బొత్స సుదర్శన రావుకు నెలకు రూ. 10,000 గౌరవ వేతనం చెల్లిస్తారు.

# పేదల ఆరోగ్యంపై ప్రభుత్వం కన్నెర్ర

**-మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు.**

**పలాస, ఏప్రిల్ 7(వార్త):** ఆరోగ్యశ్రీ రద్దు చేసి పేద ప్రజల ఆరోగ్యం పై కూటమి ప్రభుత్వం కన్నేరు చేసిందని మాజీమంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆరోగ్య రంగాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దారుణంగా దెబ్బతీశారని, ఇప్పటికే మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం చేశారని మండిపడ్డారు. ఆరోగ్య ఆసరాను రద్దుచేయడంతో, అన్నింటికంటే ముఖ్యంగా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ను ధ్వంసం చేయడంతో మొత్తంగా ప్రజారోగ్య రంగం దారుణంగా దెబ్బతిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ పక్క ప్రభుత్వ వైద్య రంగాన్ని నాశనం చేస్తూ, ఉన్న వ్యవస్థలన్నింటినీ ప్రైవేటుపరం చేస్తూ రాజకీయం కోసం, ఆరోగ్య భద్రతను గాలికొదిలేసి ప్రజల్ని మళ్లీ అప్పులబాట పట్టిస్తున్న చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్లతో మళ్లీ ప్రజల్ని మోసం చేయడం మొదల పెట్టారన్నారు. ఇలాంటి పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు ప్రతి శాఖలో ప్రతి అధికారీ నెలరోజులకొకటో 15 రోజులకొకటో తయారు చేసుకుంటూ వస్తారు. మంత్రులుగా మేం కూడా పని చేశాం. అలాంటి పవర్ పాయింట్ ప్రజెంటేషన్లను పట్టుకుని అద్భుతం




జరిగిపోతోందని కలరింగ్ ఇవ్వడం చంద్రబాబుకే సాధ్యమైంది. చంద్రబాబు ఇవాళ చెప్పిన కాన్సెప్టులో నేను కొన్ని ప్రశ్నలు వేస్తున్నాను మీ ఆలోచనల్లో ప్రతి జిల్లాలో పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యం అందుతోందా అని ప్రశ్నించారు. ఆరోగ్యపరంగా ఎలాంటి ఇబ్బంది వచ్చినా పర్వాలేదు.. ఆదుకోవడానికి ప్రభుత్వం ఉంది, ఉచితంగా బీమా ఉంది అని ఎవరైనా గుండె మీద చేయి వేసుకుని ధైర్యంగా ఉండగలరా అని ఎద్దేవో చేశారు. రూ.25 లక్షలు ఖర్చు అయినా సరే ఒక్క పైసా చెల్లించకుండా ఆ నాణ్యమైన వైద్యాన్ని అందుకునే అవకాశం పేదలకు ఉంటుందా చికిత్స అయిన తర్వాత కూడా కోలుకునేంత వరకు జీవనోపాధి దెబ్బతినకుండా డబ్బులు అందించి ఆసరాగా నిలిచే ఆరోగ్య ఆసరా చంద్రబాబు నాయుడు చెప్పిన కాన్సెప్టులో ఉందని ప్రశ్నించారు. ఆరోగ్యశ్రీకి టీడీపీ కూటమి సర్కారు రూ.3,500 కోట్ల మేర బకాయిలు చెల్లించకుండా పెండింగ్లో పెట్టిన నేపథ్యంలో నెట్వర్క్ ఆస్పత్రులు సమ్మెకు దిగడంతో సోమవారం నుంచి ఉచిత సేవలు నిలిచిపోనున్నాయిని అన్నారు. గత ఐదేళ్లు పేద, మధ్య తరగతి వర్గాలను అపర సంజీవనిలా ఆదుకున్న ఆరోగ్యశ్రీ (ఎన్టీఆర్ వైద్య సేవ)ని టీడీపీ కూటమి సర్కారు అస్తవ్యస్థంగా మార్చేయడంతో వైద్యం కోసం మళ్లీ అప్పుల పాలవుతున్న దుస్థితి నెలకొందని అన్నారు. వైయస్సార్ సీపీ హయాంలో విస్తరించిన ప్రయోజనాలతో కూడిన కొత్త స్మార్ట్ కార్డులను అందజేశారు. పథకం సేవలు ఎలా పొందాలన్న దానిపై ప్రతి ఒక్కరికీ వివరించేలా ప్రచార కార్యక్రమాన్ని నాటి ప్రభుత్వం చేసిందని. సరికొత్త ఫీచర్లతో రూపొందించిన 1.48 కోట్ల స్మార్ట్ కార్డులను వైద్య శాఖ ముద్రించింది. గ్రామ, వార్డు సచివాల యాల వారీగా కార్డుల పంపిణీ చేసిందని అన్నారు.



# హౌస్‌హోల్డ్ సర్వే పూర్తి చేయాలి.

**పలాస, ఏప్రిల్ 7(వార్త):** హౌస్ హెూల్డ్ జియో ట్యాగింగ్ సర్వే త్వరిత గతను పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ నడిపిన రామారావు అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపాలిటీ పరిధిలో గల అన్ని సచివాలయంల అడ్మిన్ కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతము జరుగుచున్న అన్ని సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో ప్రస్తుతం జరుగుతున్న హౌస్ హెూల్డ్ జియో ట్యాగింగ్ సర్వే, వర్క్ ఫ్రం హెూం సర్వే, చిల్డ్రన్ విత్ ఆధార్ సర్వే, డెత్ ఆడిట్ రి-వెరిఫికేషన్ సర్వే, తంబ్ ల సర్వేల ప్రగతి పై పురపాలక సంఘంలో గల సర్వేలలో ఎవరైనా కార్యదర్శులు అలసత్వం వహించినట్లైతే శాఖపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఈ సమావేశంలో 16 సచివాలయంల అడ్మిన్ కార్యదర్శులు కూడా పాల్గొన్నారు.

# రీ సర్వేతో భూ సమస్యలకు పరిష్కారం




**పలాస, ఏప్రిల్ 7(వార్త):** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రీసర్వే ద్వారా అన్ని భూ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని పలాస ఆర్డీవో జి వెంకటేష్ అన్నారు. సోమవారం వజ్రపుకొత్తూరు మండలం, బెండి పంచాయతీ మహాదేవ పురం గ్రామంలో తహసీల్దార్ సీతారామ్మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన రీసర్వే ర్యాలీలో అయన పాల్గొన్నారు. ముందుగా గ్రామంలో రీసర్వే అవసరాలను తెలియజేస్తూ ఆర్డీవోతో పాటు రెవెన్యూ అధికారులు ర్యాలీ నిర్వహించి అనంతరం గ్రామసభ ఏర్పాటు చేశారు. పలాస జనసేన పార్టీ సమన్వయకర్త డాక్టర్ దుర్గారావు మాట్లాడుతూ ప్రభుత్వ భూములు సంరక్షించండి, పేదవాళ్లకు భూములు ఎవరైనా ఆక్రమించిన ఏమైనా అక్రమాలు జరిగిన సరిదిద్దుకొని పేదవారికి న్యాయం చేయమని అధికారులను కోరడం జరిగింది. అందరికీ ప్రభుత్వ రాజముద్రతో పాసుబుక్కులు విడుదల చేయడం జరుగుతుందని, పాస్ బుక్కులకు ఎవరు ఎటువంటి లంచాలు ఇవ్వొద్దని గట్టిగా చెప్పారు. గ్రామసభలో ఆర్డీవో మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం చేపట్టిన ఈ రీసర్వే కార్యక్రమాన్ని రైతులకు ఎటువంటి సమస్యలున్నా అర్జీలు ఇచ్చి సమస్యల పరిష్కారంతో ఈ కార్య క్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రెవెన్యూ అధికారులతో పాటు సర్వే విభా గానికి చెందిన అధికారులు, అన్ని రకాల భూములకు హద్దులు నిర్ణయించడంతో పాటు భూముల స్వభావాన్ని నిర్ధారించడం జరుగుతుందన్నారు. ఈ కార్య క్రమంలో డీటీ కె శ్రావణ్ కుమార్, సర్వేయర్ తిరుపతి రావు, డిఐఒఎస్ చంద్రశేఖర్ రావు, వీఆర్వో, విలేజ్ సర్వేయర్ లు సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సిబ్బందికి క్యాప్స్, కళ్లద్దాల పంపిణీ



**శ్రీకాకుళం, ఏప్రిల్ 7(వార్త):** రానున్న వేసవి కాలం దృష్ట్యా ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది వేసవి వేడి తాపాన్ని తట్టుకునేందుకు పోలీస్ సిబ్బంది సంక్షేమంలో భాగంగా జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో శ్రీకాకుళం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న పోలీసు సిబ్బందికి టోపీలు (క్యాప్స్),చలువ కళ్ళద్దాలు అందజేశారు. శ్రీకాకుళం వరం చారిటబుల్ ట్రస్టు వారి సౌజన్యంతో వేసవి తాపాన్ని తట్టుకునేందుకు క్యాప్స్, చలవ కళ్ళద్దాలు,ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది యొక్క విధివిధానాలు వారి సమస్యలు తెలుసుకుని శ్రీకాకుళం పట్టణంలో పూర్తిస్థాయిలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సిబ్బంది ప్రతి ఒక్కరు నిబద్ధత పనిచేసే ట్రాఫిక్ నియంత్రణకు కృషి చేయాలని సూచించారు, రానున్న వేసవి కాలం దృష్ట్యా సిబ్బంది ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటిస్తూ విధులు నిర్వర్తించాలని, శ్రీకాకుళం పట్టణంలో ముఖ్య జంక్షన్ లలో చలి వేంద్రాలు ఏర్పాటు చేసి ట్రాఫిక్ సిబ్బంది,ప్రజల కొరకు ప్రత్యేకంగా త్రాగడానికి మంచినీరు, మజ్జిగను నిరంతరం అందుబాటులో ఉండేటట్లు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వేసవి కాలంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి ఎంతగానో ఉపయోగపడే సామాగ్రిని వరం చారిటబుల్ ట్రస్ట్ వారు ఇవ్వడం అభినందనీయ మని, తద్వారా ఎండ తీవ్రతను తట్టుకొని ట్రాఫిక్ సిబ్బంది మరింత ఉత్సాహంగా విధులు నిర్వహించడానికి దోహదపడుతుందని ఎస్పీ పేర్కొన్నారు. కార్యక్ర మంలో టౌన్ డిఎస్పీ సి.హెచ్ వివేకానంద, ట్రాఫిక్ సీఐ నాగరాజు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్పీ చొరవ.. క్యాన్సర్ రోగికి రెడ్డీస్ ఆర్థికసాయం

**శ్రీకాకుళం, ఏప్రిల్ 7(వార్త):** క్యాన్సర్ వ్యాధితో 4వ దశలో అనారోగ్యంతో తీవ్రంగా బాధపడుతున్న ఓ మహిళకు డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ ఎంప్లాయిస్,వాలంటరీ ఆర్గనైజే షన్ వారు ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసి ఔదార్యం చూపించారు. ఈ నగదు చెక్కును సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి చేతుల మీదుగా క్యాన్సర్ వ్యాధిగ్రస్తి కుమారుడు నవీన్ నకు డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ నిర్వాహకులు,ఉద్యోగుల సమక్షంలో అందజేశారు. కంచిలీ మండలం,కేసరపడ గ్రామానికి చెందిన కొరికన నవీన్ ఈ ఏడాది ఫిబ్రవరిలో శ్రీకాకుళం జిల్లా పోలీసు వెబ్ సైట్ ను రూపకల్పన చేసిను, నవీన్ ను జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి అభినందించి, ప్రశంసించిన సమయాన నవీన్ వ్యక్తిగత వివరాలు కుటుంబ యోగక్షేమాలు తెలుసుకున్న క్రమంలో నవీన్ తల్లి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుందని తెలుసుకొని తక్షణమే స్పందించిన జిల్లా ఎస్పీ నవీన్ కు ఏదో ఒక విధముగా కొంత ఆర్థిక సహాయాన్ని అందించాలని తలచి డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ వారిని సంప్రదించి నవీన్ తల్లి యొక్క ఆరోగ్య పరిస్థితిని ముందు ప్రస్తావించును.మీ వంతు ఉద్యోగం లేక నగదు రూపంలో కొంత ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరడమైనది.జిల్లా ఎస్పీ అభ్యర్ధన మేరకు మానవత దృక్పథంతో తోటి వారికి సహాయం చేయాలని డాక్టర్ రెడ్డీస్ లాబరేటరీస్ ఎంప్లాయిస్ వాలంటరీ ఆర్గనైజేషన్ వారు ముందుకు వచ్చి తమ వంతు చేయూత కార్యక్రమంలో భాగంగా నవీన్ తల్లికి మెరుగైన చికిత్స నిమిత్తం ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని జిల్లా ఎస్పీ మహేశ్వర రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. తన తల్లి ఆరోగ్య చికిత్స, ఖర్చులు నిమిత్తం సహకరించిన జిల్లా ఎస్పీ, డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ ఎంప్లాయిస్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఉద్యోగులు అందరికి కృతజ్ఞత భావాన్ని నవీన్ తెలియజేసిను. కష్ట కాలంలో,ఆపదలో ఉన్న వారికి మీ వంతు సహాయ సహకారాన్ని అందించాలని పిలుపుమేరకు ముందుకు వచ్చి లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించిన డాక్టర్ రెడ్డీస్ లాబరేటరీస్ ఎంప్లాయిస్ వాలంటీర్స్ ఆర్గనైజేషన్ సభ్యులందరికీ జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో శ్రీకాకుళం టౌన్ డిఎస్పి సిహెచ్ వివేకానంద డాక్టర్ రెడ్డిస్ లాబరేటరీ కేవిఎస్ఎన్ రాజు ,ఇతర సభ్యులు దీపక్ , జోగారావు,ఎస్బి సిఐ ఇమ్మానియేల్ రాజు , జె ఆర్ పురం సీఐ ఎం అవతారం పాల్గొన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546